దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

సోమవారం 18 08 2025

సంపుటి 1 సంచిక 110

పేజీలు : 02

UDYAM / TS-09-0148996

చరిత్రలో ఈ రోజు

1650: గోల్కొండ కోట పై బడుగువారి జెండాను ఎగురవేసిన సర్వాయి పాపన్న జననం (చిత్రంలో)

1700: మరాఠా సామ్రాజ్యానికి జనరల్ బాజీ రావు I జననం

1900: సుప్రసిద్ధ భారతీయ రాజకీయవేత్త, దౌత్యవేత్త విజయలక్ష్మి పండిట్ జననం (మ.1990).

1936: చలనచిత్ర పాటల ప్రముఖ రచయిత గుల్జార్ జననం.

1939: మొట్టమొదటి సారిగా, నలుపుతెలుపు ఫిల్మ్, రంగుల ఫిల్మ్ లను, కలిపి తీసిన సినిమా ది విజార్డ్ ఆఫ్ ఓజ్ ప్రదర్శించారు.

1969: అమెరికా చలనచిత్ర నటుడు, దర్శకుడు ఎడ్వర్డ్ నార్టన్ జననం.

1988: పాకిస్తాన్ అధ్యక్షుడు మొహమ్మద్ జియా ఉల్ హక్, అమెరికా రాయబారి ఆర్నాల్డ్ రాఫెల్ అంతుచిక్కని విమాన ప్రమాదంలో మరణించారు.

ప్రతిపక్షం | అధికార పక్షం

అప్పులే అప్పులు | అభివృద్ధి కోసమే

20 నెలలు.. 20 వేల కోట్లు..



దశ, హైదరాబాద్,: అధికారంలో ఉన్న పార్టీ అభివృద్ధి చేస్తున్నామని చెబుతుంది. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అప్పులు చేస్తున్నారని గగ్గోలు పెడుతుంది. మనదేశంలో ప్రతి రాష్ట్రంలో అధికార ప్రతిపక్షాల మధ్య నిత్యం ఇలాంటి గోల జరుగుతూనే ఉంటుంది. దీనికి తెలంగాణ రాష్ట్రం మినహాయింపు కాదు. తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు అప్పులు చేసింది. ఆ అప్పుల మొత్తాన్ని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఖర్చు చేసినట్టు అప్పట్లో కేటీఆర్ సెలవిచ్చారు. ఆస్తుల కల్పన కోసమే తాము అప్పులు చేస్తున్నట్టు కేటీఆర్ వ్యాఖ్యానించారు. కానీ ఇప్పుడు కేటీఆర్ ప్రతిపక్ష పార్టీలోకి మారిపోవడంతో.. అకస్మాత్తుగా ఆయనకు అప్పులు అంటే ఒక బ్రహ్మ పదార్థం లాగా కనిపిస్తోంది. అప్పులు చేయకూడదని.. అప్పుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఆగమవుతుందనే పిలాసఫీ ఆయన నోటి వెంట నుంచి వస్తోంది. సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ కేటీఆర్ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అనవసరంగా అప్పులు చేస్తుందనే మాట వినిపిస్తోంది.ఇక అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్ర సమితి చేసిన అప్పులపై తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేసింది. అనేక సందర్భాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత రాష్ట్ర సమితి నాయకులు చేస్తున్న అప్పులపై వ్యతిరేక స్వరం వినిపించారు. నిండు శాసనసభలో భారత రాష్ట్ర సమితి నాయకులను విమర్శించారు. అయితే నాడు అప్పును తప్పు అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.. ఇప్పుడు అదే అప్పును తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నామని చెప్పడం విశేషం.. అంతేకాదు భారత రాష్ట్ర సమితి చేసిన అప్పులను తాము తీర్చుతున్నామంటూ వివరించడం గమనార్హం. అటు భారత రాష్ట్ర సమితి కూడా కాంగ్రెస్ పార్టీ చేసిన అప్పులపై అనేక సందర్భాలలో.. వివిధ వేదికలపై విమర్శలు చేస్తోంది. తాజాగా ఓ ప్రైవేట్ న్యూస్ ఛానల్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అప్పుల గురించి ఒక సెటైరికల్ వీడియో రూపొందించింది. ఆ వీడియోను భారత రాష్ట్ర సమితి ఐటి విభాగంలో పనిచేసే ఓ వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దానిని భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక wఅధ్యక్షుడు కేటీఆర్ రీ ట్వీట్ చేశారు.. కాంగ్రెస్ పార్టీ పెద్దల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండానే.. ఈ వీడియో ద్వారా తన మనసులో ఉన్న మాటను మరోసారి కేటీఆర్ బయట పెట్టారు. ,"భారత రాష్ట్ర సమితి అంత గొప్పగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తే.. ఉద్యోగులకు ఏరియర్స్ ఎందుకు చెల్లించలేదు.. కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించలేదు.. ఆరోగ్యశ్రీ బకాయిలు ఎందుకు అంతలా పెరిగిపోయాయి.. చివరికి ఔటర్ రింగ్ రోడ్డు ను కూడా తాకట్టు పెట్టారు కదా.. భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ఆర్థిక క్రమశిక్షణ అంత గొప్పగా ఉంటే ఇవన్నీ ఎందుకు జరిగాయని" కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు.

ఘనంగా మురిసెట్టి సంతోష్ జన్మదిన వేడుకలు

దశ, ఎల్బినగర్

బిజెపి మన్సురాబాద్ డివిజన్ సీనియర్ నాయకులు మొరిశెట్టి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులతోపాటు పలు కాలనీ ల సభ్యులు పెద్ద ఎత్తున హాజరై శాలువాతో సన్మానించి కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో సంతోష్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని రాజకీయంగా కూడా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ నాయకులతో పాటు వివేకానంద నగర్ కాలనీ ఫేస్ టు అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వి శ్రీరామ్ రెడ్డి, కోశాధికారి మేకల భాస్కర్ రెడ్డి, దండ శ్రీనివాస్ రెడ్డి , ప్రేరణ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బీరవోలు మట్టారెడ్డి, ఉపాధ్యక్షులు ఎం లక్ష్మారెడ్డి, కోశాధికారి పారేపల్లి యాదగిరి పాల్గొని సత్కరించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

రేవంత్ ఫ్యూచర్ సిటీకి ఫ్యూచర్ లేదు: కేటీఆర్

హైదరాబాద్: నగరంలోని ఫార్మాసిటీ భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఫార్మాసిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఇవాళ(ఆదివారం) మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తన అవివేకంతో.. గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేశారని మండిపడ్డారు. దాని స్థానంలో అవాస్తవ ప్రాజెక్ట్ అయిన ఫ్యూచర్ సిటీని ప్రవేశపెట్టారని ఆయన ధ్వజమెత్తారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20వేల ఎకరాలతో ప్రతిపాదనలు తయారు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి రైతులు ముందుకు వచ్చి తమ భూములను ఫార్మాసిటీ కోసం ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పుడు రైతన్నలు ఫార్మా కంపెనీలకు కేటాయించిన భూముల భవితవ్యంపై సందిగ్ధతలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు, రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ భూముల వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద భూ కుంభకోణానికి తెర లేపిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసే ఏ ప్రయత్నాన్నైనా బీఆర్ఎస్ తరపున అడ్డుకుంటామని కేటీఆర్ హెచ్చరించారు.

అర్థం కాని చదువుతో సతమతం అవుతున్న..

తల్లితండుల్రకు సూసైడ్ నోట్ రాసి ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ..

దశ, వరంగల్ : అర్థం కాని చదువుతో సతమతం అవుతున్నానని, ఈ చదువు తనతోకాదని, చెల్లినైనా నచ్చిన కోర్సులో జాయిన్ చేయించి మంచిగా చదవించండంటూ తల్లితండుల్రకు సూసైడ్ నోట్ రాసి ఇంటర్ విద్యార్థిని తరగతి గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన అదివారం హనుమకొండలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో చోటు చేసుకుంది. మంచిర్యాల జిల్లాకు చెందిన మిట్టపల్లి కుమార్ కవిత దంపతులు.. వారి పెద్ద కూతురు శివాని(16)ని హనుమకొండలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం జేఈఈ బ్యాచ్‌లో జాయిన్ చేశారు. అయితే శివానికి మాత్రం ఎంసెట్ బ్యాచ్‌లో కొనసాగాలని ఉన్నప్పటికీ తల్లిదండ్రుల కోరిక మేరకు జేఈఈ మెయిన్స్ కోర్సులో జాయిన్ అయింది. ఆమెకు జేఈఈ తరగతులు అర్థం కాకపోవడంతో అదివారం ఉదయం కళాశాల మూడో అంతస్థులోని తరగతి గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కాగా, ఇష్టం లేని కోర్సులో ఇమడలేకపోతున్నానని, ఇక చావే దిక్కు.. అని, చెల్లినైనా మంచిగా చదివించండంటూ రాసుకున్న సూసైడ్ నోట్ మృతురాలి లాకర్‌లో లభ్యమైంది.

వచ్చే నెల నుంచి బ్యాగుల్లో రేషన్ బియ్యం..

దశ, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతుంది రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకి శుభవార్త చెప్పబోతుందని సమాచారం. మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేశారు కనుక.. ఆగస్టు వరకు రాష్ట్రంలో రేషన్ పంపిణీ ఆగిపోయింది. వచ్చె నెల అనగా సెప్టెంబర్ నుండి రేషన్ పంపిణీ తిరిగి ప్రారంభం కాబోతుంది. ఈ క్రమంలో రేషన్ తీసుకునే వారికి ఉచితంగా రేషన్ బ్యాగులను ఇవ్వనుంది. ఈ బ్యాగుల్లో సన్న బియ్యంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలు కూడా ఉంటాయని తెలుస్తోంది.

పెద్ద అంబర్ పేటలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ లక్ష్మారెడ్డి పాలెం, శిల్పి కాలనీల లో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం మూడో వార్షికోత్సవం మరియు బోనాల పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించడం జరిగింది. ఇందులో భాగంగా టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి) స్థానిక నాయకులతో కలిసి పెద్ద అంబర్పేట్ లో గల బోనమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఎంతో పవిత్రమైన శ్రావణమాసంలో కోరిన కోరికలు తీర్చాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించడం జరిగిందని కాలనీ మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం పాల్గొన్నారు..

దశ, పెద్ద అంబర్ పేట

బీసీలకు అవకాశాలు ఇచ్చేందుకు ఏ పార్టీ సిద్ధంగా లేదు: తీన్మార్ మల్లన్న

దశ, నిజామాబాద్ : బీసీలకు రాజకీయ అవకాశాలు ఇవ్వడానికి ఏ పార్టీ సిద్ధంగా లేదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్‌లోని 8 స్థానాల్లో బీసీ అభ్యర్థులను బరిలో దింపుతామని ఆయన ప్రకటించారు. ఆదివారం నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నుంచి నిజామాబాద్ ఎంపీగా గెలుపొందిన కల్వకుంట్ల కవిత.. ఈ జిల్లాకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 25 లక్షల మంది బీసీ జనాభా ఉంటే.. వారిలో ఒక్క బీసీ వర్గానికి చెందిన వారు లేరని గుర్తు చేశారు. అయితే కామారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఉన్న ఏకైక బీసీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అని.. ఆ ఒక్క బీసీ సీటును సైతం వెలమ దొర కేసీఆర్ లాక్కున్నారని మండిపడ్డారు.

ఉమ్మడి నిజామాబాద్‌లో ఏ రాజకీయ పార్టీ కూడా బీసీలకు అవకాశం ఇవ్వ లేదన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఓడినా, గెలిచినా ఏడు సార్లు ఆయనకు అవకాశం ఇచ్చిందన్నారు. అయినా అక్కడ ఓసీ జనాభా ఎంత అంటూ ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బీసీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ప్రతి ఎన్నికల్లో అసెంబ్లీ స్థానం మారుస్తూ ఆయనకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

సమగ్ర కుల గణనలో ఓసీ జనాభా 15 శాతం అని తేలిందని.. సీఎం రేవంత్ రెడ్డి ఆ 15 శాతం తీసుకొని పక్కకు జరుగు అంటూ తీన్మార్ మల్లన్న వ్యంగ్యంగా అన్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..

నీతి, నిజాయితీ, విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలి

❖ సుప్రీంకోర్టు అడ్వకేట్ మల్యాద్రి నేరెళ్ల

దశ, హైదరాబాద్ : నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాంనగర్ లోని శ్రీ సాయి బ్యూటిషన్ సెంటర్ లో ఐడి కార్డులు, మరియు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వపు జడ్జి, సుప్రీంకోర్టు అడ్వకేట్ మల్యాద్రి నేరెళ్ల హాజరయ్యారు. కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ కమిషన్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ నీలా శ్రీధర్ అధ్యక్షత వహించారు. అధ్యక్షులుగా కటకం శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కల్వ వీరేందర్, ఉపాధ్యక్షులు బుస్సా రమేష్, కోశాధికారి సరాఫ్ రజనీష్, శ్రీకాంత్ గుప్తా, ముషీరాబాద్ నవీన్ గౌడ్ సినీ నటుడు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాల్యాద్రి నేరెళ్ల ప్రసంగిస్తూ హ్యూమన్ రైట్స్ సంస్థ మంచి మంచి కార్యక్రమాలు చేయాలని, నీతి, నిజాయితీ, విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నవ్వుతూ నవ్విస్తూ అందరిని ప్రేమపూర్వకంగా ఉంచేలా చేయాలని సూచించారు. ఉపాధ్యక్షురాలు సరాఫ్ తులసి గుప్తా కి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఆయన ఘనంగా సత్కరించారు. పలువురు తులసి గుప్తాను అభినందించారు. కార్యక్రమం ఆహుతులందరి సమక్షంలో ఎంతో ఉత్సాహంగా జరిగింది.

అంటురోగాలు-నివారణ

వర్షాకాలం అంటురోగాలు ప్రభలి
ఆరోగ్యం చెడిపోయి
ఆసుపత్రిపాలు, డబ్బులు ఖర్చు
ఆర్థికంగా క్రుంగుబాటు

ఆహారము, నీరు,పరిసరాలు,
అపరిశుభ్రమైన వాతావరణం
వ్యాధులు వ్యాప్తి చెందటానికి
అన్ని రోగాల బారిన పడడానికి

బాలింతలు, పిల్లలు
వృద్ధులు, దీర్ఘకాలిక రోగులు
నిత్యము శుభ్రత పాటించాలి
తాజ ఆహారము భుజించాలి

ముఖానికి మాస్క్ ధరించాలి
సోపుతో దేహశుద్ధి చేసుకోవాలి
అనుమానమొచ్చిన వైద్యున్ని
సంప్రదించాలి, అవసరమైన
మందులు వాడాలి

సత్వర చర్యలు చేపట్టకున్న
స్వంత వైద్యము చేసుకున్న
ప్రాణాలకే ప్రమాదమొస్తుంది
పరిస్థితి తారుమారౌతుంది

అంటురోగాలబారిన పడకుండ
ఆరోగ్య సూత్రాలను పాటించి
ఆదర్శంగా ఉండాలి
ఆర్థికంగా నష్టం జరుగకుండా
చూసుకోవాలి.

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

సమాజం ఎటు పోతోంది..

గత ఐదేళ్ళలో తెలంగాణలో 10 రెట్లు పెరిగిన అబార్షన్లు..

దశ, రంగారెడ్డి: యువతలో మారుతున్న అలోచన విధానం, ఆర్థిక స్వేచ్ఛ, వెస్ట్రన్ కల్చర్ ప్రభావం సమాజంపై అనేక విషయాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా సహజీవనం, కో లివింగ్ కల్చర్ ప్రభావం వలన కలిగే దుష్ఫలితాలు ఎలా ఉన్నాయో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సాక్షిగా వెల్లడైంది. గత ఐదేళ్లుగా తెలంగాణలో అబార్షన్లు భారీగా పెరిగాయని ప్రకటించారు. ఈ లెక్కలు ప్రజలను ఆందోళన కలిగించేలా ఉన్నాయి. అయితే దేశవ్యాప్తంగా అత్యధిక అబార్షన్స్ జరిగే టాప్ 5 రాష్ట్రాల్లో మాత్రం తెలంగాణ లేకపోవడం కొంత ఉపశమనం చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో 202425 ఆర్థిక సంవత్సరంలో 16,059 అబార్షన్స్ నమోదయ్యాయి. ఇది 202021లో నమోదైన సంఖ్యతో పోల్చితే 10 రెట్లు అధికమైందని పార్లమెంట్‌లో జరుగుతున్న వర్షాకాల సమావేశాల్లో వెల్లడయ్యింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడచిన ఐదేళ్లలో అబార్షన్స్ నాలుగు రెట్లు పెరిగాయి. 202021లో 2,282 ఉండగా... 202425 నాటికి 10,676కు పెరిగాయి. ఈ గణాంకాలు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం వెల్లడించింది.

ఇటీవల తెలంగాణ రాష్ట్రం మరొక విచారకర ఘటనకు వేదికైంది. హైదరాబాద్‌కి చెందిన ఎస్ఆర్‌నగర్ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలిక గర్భవతిగా మారిన నేపథ్యంలో, ఆమె తల్లి హైకోర్టును ఆశ్రయించింది. అబార్షన్‌కు అనుమతించాలంటూ వేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి జస్టిస్ నాగేశ్ భీమపాక్ విచారణకు తీసుకున్నారు. అయితే, న్యాయస్థానం ఏర్పాటుచేసిన మెడికల్ టీం సమర్పించిన నివేదిక ప్రకారం..

బాలికకు 28 వారాలుగా ట్విన్ ఫీటస్ ఉందని, ఈ దశలో అబార్షన్ చేస్తే తల్లి, శిశువుల ప్రాణాలకు ప్రమాదం కలగొచ్చని పేర్కొంది. దాంతో హైకోర్టు అబార్షన్ కు అనుమతించలేదు. ఈ గణాంకాలు, సంఘటనలు ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. తక్కువ వయస్సు గల బాలికలు గర్భవతులవడమే కాకుండా.. అబార్షన్ల సంఖ్యలో తీవ్రమైన పెరుగుదల అనేక సామాజిక, ఆరోగ్యపరమైన, న్యాయపరమైన సమస్యలకు సంకేతంగా నిలుస్తోంది. మహిళల ఆరోగ్యం, రక్షణ, న్యాయ సమర్థత కోసం ప్రభుత్వం, సమాజం కలిసికట్టుగా స్పందించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

దేశవ్యాప్తంగా అత్యధిక అబార్షన్స్ జరిగే టాప్-5 రాష్ట్రాలు ఇవే ..

మహారాష్ట్ర: **2,07,019**
తమిళనాడు: **1,01,414**
అస్సాం: **76,642**
కర్ణాటక: **70,241**
రాజస్థాన్: **53,714**

సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయండి

దశ,తిరుమలగిరి : ఈనెల 19 నుండి 22 తారీకు వరకు సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు జరుగుతాయని అ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లముల యాదగిరి అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభ మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, గాజుల రామవరం మహారాజ గార్డెన్ లో ఈనెల 19 నుండి 22 తారీకు వరకు జరుగుతాయని అట్టి మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఫయాజ్ , గిరిజన సమాఖ్య తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ మనోజ్ కుమార్, కందుకూరు రవి, బోండ్ల వెంకన్న, శ్రీరాములు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో రోడ్డు ప్రమాదం

❖ యువకుడు మృతి

దశహుజూరాబాద్,:పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన బొడిగ సందీప్ (25) అనే యువకుడు మరణించాడు. మృతుడు హోంగార్డు బొడిగ తిరుపతి కుమారుడు.ఈ విషాద సంఘటన ఆదివారం ఉదయం బతుకమ్మ సౌలల్ల వద్ద చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల్లో తీవ్ర విషాదం అలుముకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఆర్యవైశ్య సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు మిట్టపల్లి రమేష్ జన్మదిన వేడుకలు

దశ సూర్యాపేట ప్రతినిధి: జన్మదినం, పెళ్లిరోజు సందర్భంగా ప్రతిఒక్క ఆర్యవైశ్యుడు ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వేంకటేశ్వర్ రావు ఇచ్చిన పిలుపుమేరకు సూర్యాపేట ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు మిట్టపల్లి రమేష్ తన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటడం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం క్రమశిక్షణ కమిటి చైర్మన్ బండారు రాజా, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ లు అన్నారు. ఆదివారం మిట్టపల్లి రమేష్ జన్మదినం సందర్భంగా సూర్యాపేట జమ్మిగడ్డలో గల దత్తసాయి మందిరంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు సామాజిక బాధ్యతగా భావించి వారి వారి జన్మదినం, పెళ్లిరోజు లలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్, రాచకొండ శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, వాసవి క్లబ్ జిల్లా కోశాధికారి వెంపటి శబరి నాథ్, భానుపూరి సేవా బృందం శ్రీరంగం రాము, సహాయ కార్యదర్శి సోమా ప్రవీణ్, జూలకంటి నాగరాజు దత్తసాయి మందిరం ఇంచార్జ్ రవీంద్రబాబు, రాము, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి ముత్యాలమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

❖ అమ్మవారిని దర్శించుకున్న ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.

దశ సూర్యాపేట ప్రతినిధి: ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆనందంగా వుండాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సూర్యాపేటలో ఉన్న ఆలయాలు అభివృద్ధి చెందాయని, గత 30 సంవత్సరాల నుండి తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో బోనాలతో, వస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి 30 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఈ దేవాలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకునే వారని దానిలో భాగంగా దేవాలయానికి సిసి నిర్మాణం చేయాలని కమిటీ సభ్యులు అడగగా 12 లక్షల నిధులతో ఈరోజు సీసీ నిర్మాణం జరిగిందని తెలిపారు. శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ధికి సహాయ సహకారులు అందిస్తామని హామీఇచ్చారు. 2026లో జరిగే బోనాల పండుగకు దామోదర్ రెడ్డి వస్తారని తెలిపారు. శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు సూర్యాపేట పట్టణ ప్రజలందరికీ ఉండాలన్నారు. సూర్యాపేటలో ఎటువంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాగుల వాసు, శనగాని రాంబాబు గౌడ్, రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, బొడ్డు సాయి కృష్ణ, ఆలేటి మాణిక్యం, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి లో ఆర్ఎంపి ల ఇష్టారాజ్యం

❖ యదేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు మరియు అబార్షన్లు
❖ పరారీలో నిందితుడు ఆర్ ఎం పి శ్రీనివాస్
❖ గత కొన్నేళ్లుగా గుట్టుగా అక్రమ గర్భ విచ్ఛిత్తి చేస్తునట్టు స్థానికుల సమాచారం
❖ సెంటర్ ను సీజ్ చేసిన పోలీసులు

దశ, సూర్యాపేట ప్రతినిధి : తుంగతుర్తి లో ఆర్ ఎం పి చికిత్స వికటించి 26సంవత్సరాల గర్భిణీ మృతి పై స్పందించిన తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం సుమోటో గా స్వీకరించింది. ఆదివారం తుంగతుర్తికి చేరుకున్న విచారణ బృందం అధికారి డా గుండగాని శ్రీనివాస్, డా విష్ణు ల బృందం గర్భిణీకి చికిత్స చేసిన నకిలీ వైద్యుడు /ఆర్ ఎం పి శ్రీనివాస్ నిర్వహిస్తున్న అక్రమ ఆసుపత్రి పైన విస్తుపోయే నిజాలు వెలుగు తీశారు. సదరు ఆర్ ఎం పి శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలు గా ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా సాయి బాలాజీ ఆసుపత్రి నిర్వహించడం తో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు గుట్టు చప్పుడు కాకుండా తనతోటి ఆర్ ఎం పి లు కొందరి తో కలిసి ఒక మాఫియా లాగ తయారు అయి లింగ నిర్ధారణ పరీక్షలు తో పాటు గర్భ విచ్ఛిత్తి ని అక్రమంగా కొన్ని సంవత్సరాలనుండి ప్రోత్సహిస్తునట్టు స్థానికుల నుండి సమాచారం సేకరించారు. నిందితుడు ఆర్ ఎం పి శ్రీనివాస్ పోలీసులు వెతికే పనిలో ఉన్నారని ఇంకా ఎంత మందికి అబార్షన్లు చేసింది, ఎంత మంది ఇతర ఆర్ ఎం పి ల పాత్ర ఇందులో వుంది అనేది విచారణ లో తేలనుందని డా జి. శ్రీనివాస్ తెలియ చేశారు. గతంలో కూడా ఈ అక్రమ దందాపై స్థానికులు కొందరు జిల్లా వైద్యధికారికీ సమాచారం ఇచ్చిన కూడా ఎటువంటి చర్యలుతీసుకోలేదని,అపుడు సరిఅయినా చర్యలు తీసుకొని ఈరోజు ఒక నిండు గర్భిణీ మృతి చెంది ఉండక పోవు అని తెలంగాణ వైద్య మండలి వైస్ చైర్మన్ డా జి. శ్రీనివాస్ కి స్థానికులు తెలియ చేశారు. ప్రస్తుత సూర్యాపేట జిల్లా వైద్యధికారి డా చంద్రశేఖర్ ని ఫోన్ లో సంప్రదించగా గతంలోని ఫిర్యాధులు తన దృష్టికి రాలేదని ఇటీవలే ఇంచార్జి గా నియమితులు అయి వచ్చానని ఇటువంటి అక్రమ గర్భ విచ్ఛిత్తి గాని, ఇంజెక్షన్స్ వేయడం, ఆపరేషన్ లు వంటి చికిత్సలు నిర్వహించే ఆర్ ఎం పి పై తప్ప కుండ చర్యలు తీస్కుంటామని హామీ ఇచ్చారు. సదరు ఆర్ ఎం పి శ్రీనివాస్ పై ఎన్ ఎం సి చట్ట ప్రకారం కేసు నమోదు చేయనున్నట్లు అధికారులు తెలియచేసారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కార్యవర్గ నియామకం

దశ హుజురాబాద్: హుజురాబాద్ మండలం జూపాక గ్రామానికి చెందిన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా గిన్నారపు మహేందర్, ఉపాధ్యక్షులుగా గురుకుంట్ల రాజు, కోశాధికారిగా ఇల్లందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఇల్లందుల వెంకటేష్ , కార్యదర్శిగా ఇల్లందుల చందు, గౌరవ అధ్యక్షులుగా ఇల్లందుల రమేష్, మునిగాల సారయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గురుకుంట్ల తిరుపతి, శ్రీకాంత్, మహేష్, రాజేష్, రాజకుమార్, వినోద్ కుమార్, మోహన్, రాకేష్, పెద్దరాయుడు, కళ్యాణ్, అక్షయ్, వెంకట వంశీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మహేందర్ మాట్లాడుతూ, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. అలాగే తన నియామకానికి సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పేటలో ఘనంగా శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలు

❖ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

దశ సూర్యాపేట ప్రతినిధి : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ లోని శ్రీ శ్రీ శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి కి ఆదివారం వైభవోపేతంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా BRS పట్టణ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ బూర సుష్మరాణి బాల సైదులు గౌడ్ నివాసం నుండి బోనమెత్తి.. అనంతరం దేవాలయంలో నిర్వహించిన బోనాల పండుగ వేడుకకు మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్ సభ్యులు కక్కిరేణి నాగయ్య గౌడ్ గౌడ పెద్దలు, పూజారులు ఘనస్వాగతం పలికి సన్మానం చేసి సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి దయతో సూర్యాపేట ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పంటలు బాగా పండి,రైతులు అందరూ సుభిక్షంగా ఉండాలని.భక్తులందరూ భక్తిశ్రద్ధతో పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పుట్ట కిషోర్, జీడి బిక్షం, ఆకుల లవకుశ, సవరాల సత్యనారాయణ, రాపర్తి శ్రీనివాస్, పల్స వెంకన్న, ఏలుగురి రాంబాబు, కక్కిరేణి ఆనంద్,రాపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.